
శోభాయాత్రలో పాల్గొన్న టీజీ భరత్, తదితరులు



అంతా రామమయం

- పండుగలా 'అయోధ్య రామయ్య' వేడుకలు
- పలుచోట్ల సీతారాముల కల్యాణోత్సవాలు
- కాషాయ వర్ణ పతాకాలతో శోభిల్లిన కర్నూలు నగరం
- వైభవంగా సీతారాముల పట్టాభిషేక మహోత్సవం
- అయోధ్య ఘట్టాన్ని వీక్షించేందుకు ఎల్‌ఈడీ స్ర్కీన్‌లు




కర్నూలులో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు


యువతి కోలాహలం


ఆంజనేయస్వామి వేషధారణలో చిన్నారులు


మంత్రాలయంలో పాల్గొన్న ఎమ్మెల్యే, పీఠాధిపతి తదితరులు


ఆదోనిలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజలు

కర్నూలు(కల్చరల్) జనవరి 22: జై శ్రీరామ్ అంటూ మిన్నంటే నినాదాలు ఒక వైపు.. 'శ్రీరామ జయ రామ జయజయ రామా...' అంటూ శ్రీరామనామ జప పారాయణాలు మరోవైపు.. కౌసల్య పుత్రా అంటూ ఆలయాల్లో అభిషేక, అర్చనాది మహా మంగళ హారతులు ఇంకోవైపు. ఇక్కడ అక్కడ అని కాకుండా, అంతటా 'అంతా రామమయం..'గా మారింది. అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా జిల్లాలో 'అయోధ్య రాముని' వేడుకలను వైభవంగా నిర్వహించారు. కోదండ రాముని కల్యాణ వేడుకలను కన్నుల పండువగా చేశారు. కర్నూలు నగరం కాషాయ వర్ణ పతాకాలతో శోభితమై కనిపించింది. భారీ జెండాలు, కరపత్రాలు, ఫ్లెక్సీ బ్యానర్లపై ముద్రించిన శ్రీరాముని చిత్ర రూపమే భక్తులకు మనో నేత్రంపై నిలిచింది. దశరథ నందనుడి వేడుకలను దశదిశలా చాటి చెబుతూ బీజేపీ, వీహెచ్‌పీ, బజరంగ్ దళ్‌తోపాటు వాటి అనుబంధ సంస్థలైన దుర్గావాహిని, మాతృశక్తి, కర్నూలు కార్తీక దీపోత్సవ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిపారు. కర్నూలు పాతనగరంలోని జమ్మిచెట్టు నుంచీ 15 అడుగుల శ్రీరాముని విగ్రహంతో ఈ శోభాయాత్ర చేపట్టారు. వివిధ ధార్మిక, ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు, దేవాలయాల కమిటీల నిర్వాహకులు, మహిళా భక్తులతో సాగే ఈ శోభాయాత్రలో పాతనగరం నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈ శోభాయాత్రలో యువత సందడి చేశారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణలు, జానపద కళారూపాల ప్రదర్శనలు, మహిళల కోలాటాలు, భజనలు, సంకీర్తనలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.









భారీగా ఓటర్ల తొలగింపు

- 1.46 లక్షల మంది అనర్హులు
- జిల్లా వ్యాప్తంగా పెరిగిన ఓటర్లు 74,166
- మొత్తం ఓటర్లు 20,14,794
- మహిళా ఓటర్లే అధికం.. రాబోయే ఎన్నికల్లో వారే కీలకం
- 18-19 ఏళ్ల ఓటర్ల నమోదులో పురోగతి.. 30,799 ఓటర్లు నమోదు

కర్నూలు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మరో నెలలో 2014 సార్వత్రిక ఎన్నికల నగారా మోగనుంది. వచ్చే నెల మధ్యలో ఎన్నికల షెడ్యూలు ప్రకటించే అవకాశం ఉంది. ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల అన్వేషణలో నిమగ్నం అయ్యాయి. కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ఆదేశాలతో జిల్లా ఎన్నికల యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. కీలకమైన ఓటర్ల జాబితాను కలెక్టరు, ఎన్నికల అధికారి జి.సృజన సోమవారం విడుదల చేశారు. ఓటర్ల తొలగింపును, నమోదు పరిశీలిస్తే.. గత ఏడాది కంటే 74,166 మంది ఓటర్లు పెరిగారు. కర్నూలు పార్లమెంట్ స్థానం పరిధిలోని కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ సహా నంద్యాల పార్లమెంట్ పరిధిలోని పాణ్యం నియోజకవర్గంతో కలిపి కర్నూలు జిల్లాలో మొత్తం 20,14,794 మంది ఓటర్లు ఉన్నారు. మహిళా ఓటర్లే అధికంగా ఉండడంతో గెలుపోటములను వారే ప్రభావితం చేయనున్నారు.

1.46 లక్షల ఓటర్లను తొలగించారు

కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలు ప్రకారం ప్రతి ఏటా జనవరి నుంచి డిసెంబరు ఆఖరి వరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్‌ఎస్‌ఆర్) నిర్వహించి జనవరి 22న తుది ఓటర్ల జాబితాను జిల్లా ఎన్నికల అధికారి విడుదల చేస్తారు. అయితే.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రతిపక్షాల పార్టీల సానుభూతిపరుల ఓటర్లు భారీగా తొలగించడమే కాకుండా.. బోగస్ ఓటర్లను పెద్ద ఎత్తున చేర్పించారని ప్రతిపక్ష పార్టీ నాయకులు సీఈసీకి ఫిర్యాదు చేశారు. సీఈసీ ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024లో భాగంగా జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు ఇంటింటి ఓటర్ల పరిశీలన నిర్వహించారు. అక్టోబరు 27న ముసాయిదా ఓటర్ల జాబితా జారీ చేశారు. అదే రోజు నుంచి డిసెంబరు 9వ తేది వరకు స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 చేపట్టారు. నవంబరు 4,5, డిసెంబరు 2,3వ తేదీల్లో ప్రత్యేక ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ మొత్తం ప్రక్రియలో చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్లు కలిసి 1.46 లక్షల మందిని జాబితా నుంచి తొలగించారు. అదే క్రమంలో 18 ఏళ్లు పైబడిన అర్హులైన వారి నుంచి 2.20 లక్షల మందిని ఓటర్లుగా నమోదు చేశారు. అంటే.. చేర్పులు, తొలగింపులు పోను ఎస్‌ఎస్‌ఆర్-2023 ఓటర్ల జాబితాలో పోలిస్తే.. ఎస్‌ఎస్‌ఆర్-2024లో 74 వేల మంది ఓటర్లు పెరిగారు.

అత్యధికంగా కర్నూలు.. అత్యల్పంగా కోడుమూరు:

వివిధ కారణాలతో జిల్లాలో ఓటర్లను తొలగించారు. అందులో అత్యధికంగా కర్నూలు నియోజకవర్గంలో 28,964 ఓటర్లు తొలగిస్తే... అత్యల్పంగా కోడుమూరు (ఎస్సీ) నియోజకవర్గంలో 11,435 ఓటర్లను తొలగించారు. పాణ్యంలో 22,747, పత్తికొండలో 19,794, ఎమ్మిగనూరులో 17,259, మంత్రాలయంలో 15,226, ఆదోనిలో 16,743, ఆలూరులో 14,114 ఓటర్లను తొలగించారు. అదే క్రమంలో అక్టోబరు 27 నుంచి డిసెంబరు 9 వరకు నిర్వహించిన స్పెషల్ సమ్మరీ రివిజన్-2024లో భాగంగా అత్యధికంగా పాణ్యం నియోజకవర్గంలో 27,341 ఓటర్ల కొత్తగా నమోదు చేస్తే.. అత్యల్పంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 14,088 ఓటర్లు నమోదు చేశారు. కర్నూలులో 20,922, పత్తికొండలో 14,273, కోడుమూరులో 17,623, మంత్రాలయం 14,148, ఆదోనిలో 16,833, ఆలూరులో 13,149 ఓటర్లు నమోదు చేశారు.



వృద్ధ ఓటర్లు 24,478:

జిల్లాలో 80 ఏళ్లు పైబడిన వృద్ధ ఓటర్లు 24,478 మంది ఉన్నారు. వారిలో అత్యధికంగా ఆదోనిలో 4,683 మంది ఉంటే.. అత్యల్పంగా మంత్రాలయంలో 1,680 మంది ఉన్నారు. నాన్ రెసిడెన్స్ ఇండియన్స్ (ఎన్‌ఆర్‌ఐ) ఓటర్లు 111, సర్వీస్ ఓటర్లు 1,602, దివ్యాంగులు (పీడబ్ల్యూడీ) ఓటర్లు 22,863 మంది ఉన్నారు.

మహిళా ఓటర్ల తీర్పే కీలకం:

సోమవారం కలెక్టరు జి. సృజన విడుదల చేసిన ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో మహిళా ఓటర్లు 10,19,597 మంది ఉంటే.. పురుష ఓటర్లు 9,94,885 మంది ఉన్నారు.

నియోజకవర్గాల వారిగా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలు

నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	పురుష ఓటర్లు	మహిళా ఓటర్లు	థర్డ్ జెండర్	మొత్తం ఓటర్లు
కర్నూలు	258	1,31,150	1,39,760	32	2,70,942
పాణ్యం	340	1,57,113	1,65,306	75	3,22,494
పత్తికొండ	255	1,09,673	1,09,943	23	2,19,639
కోడుమూరు(ఎస్సీ)	275	1,21,050	1,20,703	14	2,42,767
ఎమ్మిగనూరు	271	1,19,769	1,23,253	45	2,43,067
మంత్రాలయం	237	1,00,732	1.04,677	20	2,05,429
ఆదోని	256	1,27,798	1,29,682	49	2,57,529
ఆలూరు	294	1,27,600	1,26,273	54	2,53,927
మొత్తం	**2,186**	**9,94,885**	**10,19,597**	**312**	**20,14,794**

నియోజకవర్గం వారీగా పెరిగిన ఓటర్లు

నియోజకవర్గం	2023 ఓటర్లు	2024 ఓటర్లు	పెరిగిన ఓటర్లు
కర్నూలు	2,67,239	2,70,942	3,703
పాణ్యం	3,03,900	3,22,494	18,594
పత్తికొండ	2,17,180	2,19,639	2,459
కోడుమూరు	2,25,850	2,41,767	15,917
ఎమ్మిగనూరు	2,34,981	2,43,067	8,086
మంత్రాలయం	1,96,831	2,05,429	8,598
ఆదోని	2,47,170	2,57,529	10,359
ఆలూరు	2,47,477	2,53,927	6,450
మొత్తం	**19,40,628**	**20,14,794**	**74,166**

బలవంతపు అరెస్టులు దుర్మార్గం

అంగన్‌వాడీల నిరసన


తాళ్లతో చేతులను కట్టుకుని అంగన్‌వాడీల నిరసన

కర్నూలు(హాస్పిటల్), జనవరి 22: సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెలో భాగంగా చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమని కార్మిక సంఘం నేతలు ధ్వజమెత్తారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు అంగన్‌వాడీ ఉద్యోగులను, కార్మిక సంఘాల నాయకులను పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడాన్ని నిరసిస్తూ సోమవారం సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో కర్నూలు శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు తాళ్లతో బంధించుకొని నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాధాకృష్ణ, అంజిబాబు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు పి.నిర్మల మాట్లాడుతూ ఛలో విజయవాడకు వెళ్లిన అంగన్‌వాడీ ఉద్యోగులను ఎక్కడికక్కడ బస్సులు, రైళ్లలో అరెస్టులు చేయడం దారుణమన్నారు. 42 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల ఉద్యమాన్ని ప్రభుత్వం పోలీసులతో అణిచివేయాలని చూస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు భాస్కర్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్, సీఐటీయూ నాయకులు సాయిబాబా, విజయన్, సుధాకరప్ప, మహ్మద్ రఫీ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులపై అమలు చేస్తున్న నిర్బంధకాండను ఆపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

విధుల్లో చేరిన 1100 మంది అంగన్‌వాడీలు

సోమవారం జిల్లాలో 1100 మంది అంగన్‌వాడీ ఉద్యోగులు విధుల్లో చేరినట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటలక్ష్మి తెలిపారు. కొందరు కొన్ని కారణాల వల్ల రాలేకపోయారని అన్నారు. మంగళవారం విధుల్లో చేరని వారిని తొలగిస్తూ (టెర్మినేషన్) ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

సీమ రేంజ్‌లో 24 మంది ఆర్ఎస్ఐలకు స్థానచలనం

కర్నూలు, జనవరి 22: రాయలసీమ రేంజ్ పరిధిలో 24 మంది ఆర్ఎస్ఐలను బదిలీ చేస్తూ డీఐజీ ఎస్.సెంథిల్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎక్కువ కాలం ఒకే జిల్లాలో పని చేసిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు.

ఆర్ఎస్ఐ పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
మద్దప్ప	ఏఆర్, కర్నూలు	ఏఆర్, కడప
అహ్మద్ హుశేన్	ఏఆర్, కర్నూలు	ఏఆర్, తిరుపతి
ప్రదీప్ కుమార్	ఏఆర్, కర్నూలు	ఏఆర్, కడప
రమేష్	ఏఆర్, కర్నూలు	ఏఆర్, కడప
సద్దాం హుశేన్	ఏఆర్, కర్నూలు	ఏఆర్, కడప
రామమహేశ్వరరెడ్డి	ఏఆర్, కర్నూలు	ఏఆర్, తిరుపతి
అల్లాఉద్దీన్	ఏఆర్, నంద్యాల	ఏఆర్, కడప
సోమశేఖర్	ఏఆర్, నంద్యాల	ఏఆర్, అన్నమయ్య
వీరన్న	ఏఆర్, నంద్యాల	ఏఆర్, అన్నమయ్య
దాదాపీరయ్య	ఏఆర్, నంద్యాల	ఏఆర్, తిరుపతి
కాశీ చరణ్	ఏఆర్, నంద్యాల	ఏఆర్, అన్నమయ్య
కృష్ణమోహన్ రెడ్డి	ఏఆర్, నంద్యాల	ఏఆర్, తిరుపతి
బాబ్‌జాన్	ఏఆర్, కడప	ఏఆర్, కర్నూలు
పావని	ఏఆర్, కడప	ఏఆర్, కర్నూలు
అప్పలనాయుడు	ఏఆర్, కడప	ఏఆర్, కర్నూలు
వైడీ నాయుడు	ఏఆర్, కడప	ఏఆర్, కర్నూలు
మధుశంకర్	ఏఆర్, కడప	ఏఆర్, కర్నూలు
రామస్వామి రాజు	ఏఆర్, కడప	ఏఆర్, కర్నూలు
శ్రీనాథరావు	ఏఆర్, కడప	ఏఆర్, నంద్యాల
అమర్నాథ్ రెడ్డి	ఏఆర్, అన్నమయ్య,	ఏఆర్, నంద్యాల
ఏసీఎం వరమా	ఏఆర్, అన్నమయ్య	ఏఆర్, నంద్యాల
రవి	ఏఆర్, అన్నమయ్య	ఏఆర్, నంద్యాల
మురుగన్	ఏఆర్, అన్నమయ్య	ఏఆర్, నంద్యాల
రామ్మోహన్	ఏఆర్, చిత్తూరు	ఏఆర్, నంద్యాల

సెబ్‌లో బదిలీలు

కర్నూలు(అర్బన్), జనవరి 22: స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విభాగంలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు సీఐల బదిలీలు జరిగాయి. సోమవారం రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ ఎం.రవిప్రకాష్ ఉత్తర్వులను జారీ చేశారు. ఆమేరకు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో బదిలీలు ఇలా జరిగాయి.

ఆర్ఎస్ఐ పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
ఎస్. విజయకుమార్	తాడిపత్రి	నంద్యాల
ఈ.నరసానాయుడు	అనంతపురం	కర్నూలు
ఎం. సత్యనారాయణ	కర్నూలు	తిరుమల
బీ. శ్యామ్ ప్రసాద్	కోడుమూరు	పీలేరు
పి. బార్గవరెడ్డి	మడకశిర	ఎమ్మిగనూరు
కే. జయంత్	తనకల్లు	డోన్
వీ. హరికృష్ణ	ఆదోని	చిత్తూరు
జీ. సుందర్	ఆలూరు	వాయల్పాడు
ఎం జయరామునాయుడు	ఎమ్మిగనూరు	మైదుకూరు
పి. రాజశేఖరగౌడ్	కర్నూలు డిటిఎఫ్	హిందూపురం
ఎం. మంజులా	కర్నూలు	బద్వేలు
జీ సృజన్‌బాబు	కోసిగి	కుప్పం
జి. బీమలింగం	డోన్	తిరుపతి
ఏ. రమేష్‌రెడ్డి	నందికొట్కూరు	మదనపల్లె
జీ. నాయుడు	ఆత్మకూరు	ముద్దనూరు
బీ. నాగమణి	నంద్యాల	ఎస్ఆర్ పేట్ సీపీ
జి. విశ్వనాథ్‌రెడ్డి	కడప	నంద్యాల
ఎస్, రామాంజనేయులు	పులివెందుల	కోడుమూరు
డబ్ల్యూ విన్నిలత	ఎల్ఆర్ పల్లె	ఆదోని
వై. జోగేంద్ర	చిత్తూరు	బనగానపల్లె
పి. వర్తనాదేవీ	నగరి	కోవెలకుంట్ల
బీ. సీతారామిరెడ్డి	పుంగనూరు	నందికొట్కూరు
ఎస్ఎం రఫి	నరహరిపేట	కర్నూలు ఐడబ్ల్యూ
ఎస్. మహబూబ్ బాష	కట్టిఫామ్ సీపి	కోసిగి
డి. సోమశేఖర్	స్టేట్ హెడ్‌క్వార్టర్	ఆలూరు
కేఆర్ రాజేంద్రప్రసాద్	స్టేట్ హెడ్‌క్వార్టర్	కర్నూలు

టీడీపీ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడిగా భరత్‌కుమార్



బీటి నాయుడిని కలిసిన భరత్ కుమార్

కర్నూలు(అర్బన్), జనవరి 22: టీడీపీ ప్రొఫెషనల్ వింగ్ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడిగా భరత్‌కుమార్‌ని నియమిస్తూ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో ఇంజనీరింగ్ పూర్తి చేసి 2014 నుంచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తూ తెలుగుదేశం పార్టీ తరఫున 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు వారి వార్డుల్లో మెజార్టీ తీసుకొచ్చేందుకు భరత్ కుమార్ కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్ చౌదరి, ధన, నవకాంత్, అశోక్ చౌదరి, రామ్ ప్రకాష్, నిఖిల్, రామాంజి, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలపై సమీక్ష



మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

కర్నూలు(కలెక్టరేట్) జనవరి 22 : జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలపై కలెక్టర్ జి.సృజన సంబంధిత అధికారులతో సోమవారం కాన్ఫరెన్స్‌హాల్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను విధిగా నిర్వహించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డీఆర్వో మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు

ధర్మకర్తల మండలికి దరఖాస్తులు

కర్నూలు(అర్బన్), జనవరి 22: వెల్దుర్తి మండలం బ్రహ్మగుండం బ్రహ్మేశ్వరస్వామి ఆలయానికి ధర్మకర్త మండలి నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11 లోపు కుల ధృవీకరణ పత్రం, ఆధార్ జిరాక్స్ కాపీ, రెండు ఫొటోలు జత పరిచి సహాయ కమిషనర్ లేదా జిల్లా దేవదాయ శాఖాధికారి కార్యాలయానికి రిజిస్టర్ పోస్టు చేయవచ్చని, లేదా నేరుగా ఇవ్వవచ్చని తెలిపారు

డిగ్రీలో ఇద్దరు డీబార్

కర్నూలు(అర్బన్), జనవరి 22: డిగ్రీ 3, 5 సెమిస్టర్ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు డీబార్ అయ్యారని పరీక్షల విభాగం కంట్రోలర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలోని 16 పరీక్షా కేంద్రాల్లో 5,479 మంది దరఖాస్తు చేసుకోగా 4,975 మంది హాజరై పరీక్షలు రాశారని పేర్కొన్నారు.

వైభవంగా ద్వాదశి వేడుకలు

స్వర్ణ రథంపై ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, జనవరి 22. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు స్వర్ణరథంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. సోమవారం ద్వాదశి వేడుకలను పురస్కరించుకుని శ్రీ మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళ వాయిద్యాల మధ్య స్వర్ణరథంపై వజ్రాలు పొదిగిన ప్రహ్లాదరాయలను ఊరేగించారు. పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు భక్తులకు ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

వైభవం.. శ్రీరామ పట్టాభిషేకం

- లలితా పీఠంలో సీతారాముల కల్యాణోత్సవం
- ఉత్సాహంగా సాగిన శోభాయాత్ర
- వేలాదిగా తరలివచ్చిన ప్రజలు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



కర్నూలు(కల్చరల్), జనవరి 22: 'సీతా రాముల కల్యాణం చూతము రారండి...'అంటూ ఆబాల గోపాలం అయోధ్య రాముడి కల్యాణ వేడుకలకు తరలి వచ్చారు. శ్రీరామ నవమి ముందే వచ్చినట్లుగా...శ్రీరామ నామ పారాయణంతో పులకించి పోయారు. అయోధ్యలోని శ్రీరామాలయంలో సోమవారం చేపట్టిన బాలరాముని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా కర్నూలు నగరంలో నిర్వహించిన 'అయోధ్య వేడుకలు' అంబరాన్నంటాయి. శ్రీ సీతారాముల కల్యాణోత్సవ సమితి ఆధ్వర్యంలో, బీజేపీ, వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ సంస్థలు, వాటి అనుబంధ సంస్థలు, నగరంలోని వివిధ ధార్మిక సంస్థలు, దేవాలయాల కమిటీల ప్రతినిధులు సహకారంతో నిర్వహించిన ఈ వేడుకలు సందడి చేశాయి. పాతనగరంలోని శ్రీ లలితా పీఠంలో ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వందలాది భక్తులు కల్యాణ వేడుకలను తిలకిస్తుండగా, శ్రీ సీతా రామ ఉత్సవ మూర్తులకు కల్యాణం జరిపించారు. ఈ వేడుకల్లో శ్రీ సీతారాముల కల్యాణోత్సవ సమితి ఆధ్వర్యంలో భక్తులకు మధ్యాహ్నం ఒంటి గంట నుంచీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఒకవైపు ఏడు ద్వారాలతో కూడిన 'అయోధ్య నమూనా ఆలయం' ఏర్పాటు చేసి శ్రీ సీతా రామ లక్ష్మణ సమేత ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ ఆలయంలో దశావతారాలతో కూడిన వివిధ రూపాలను భక్తులకై ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచీ సేకరించిన నదీజలాలలో ఉత్సవ మూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీసీతా రామ లక్ష్మణ సమేత ఉత్సవ మూర్తులను వేదికపై తీసుకువచ్చారు. ఉత్సవ మూర్తుల పల్లకీని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్, టీడీపీ కర్నూలు నియోజక వర్గం ఇన్‌చార్జి టీజీ భరత్‌లతోపాటూ బీజేపీ, వీహెచ్‌పీ, కల్యాణోత్సవ కమిటీ నాయకులు మోస్తూ శ్రీరామ నినాదాలు చేశారు. అయోధ్య రాముడి పట్టాభిషేక మహోత్సవంలో భాగంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అనంతరం త్రిదండి రామానుజ జీయర్ స్వామీజీ ధార్మిక ప్రవచన బోధన చేశారు. టీడీడీ పురాణ పండితుడు రామకృష్ణ శేషసాయిచే ఆధ్యాత్మిక బోధనల్లో శ్రీరాముని గొప్పదనాన్ని వర్ణించారు. అనంతరం శ్రీరాముల వారి పట్టాభిషేక మహోత్సవాన్ని



శ్రీరామునికి పట్టాభిషేకం

శాస్త్ర పండితులు డాక్టర్ మామిళ్లపల్లి నాగఫణిశాస్త్రి బృందంచే వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు కగ్గోలు హరీష్‌బాబు, కేడీసీసీ బ్యాంకు ఛైర్ పర్సన్ ఎస్వీ విజయమనోహరి, కేశవరెడ్డి విద్యాసంస్థల అధినేత కేశవరెడ్డి, శ్రీ సీతారామ కల్యాణోత్సవ సమితి ప్రతినిధులు కె. క్రిష్ణన్న, డాక్టర్ మోక్షేశ్వరుడు, ఎస్వీ నారాయణరెడ్డి, మహోబలేష్, నాగోజీరావు, నటేష్‌కుమార్, కల్కి మురళి, కే గోపీనాథ్, లక్ష్మయ్య తదితరులు భక్తులకు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అయోధ్య రామమందిర నిర్మాణానికి సహకరించిన దివంగత జి. పుల్లారెడ్డి తనయుడు ఏకాంబరేశ్వరరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. అలాగే 1990 దశకంలో అయోధ్యకు వెళ్లి కర సేవలు చేసిన 50 మంది నాటి కరసేవకులను వేదికపై సత్కరించారు. కర్నూలు నగరంలో జరిగిన ఈ వేడుకలను దివంగత జి. పుల్లారెడ్డికి అంకితం చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.





ఆకట్టుకున్న వేషధారణలు, హాజరైన భక్తులు

కోడుమూరులో నందీశ్వర ద్వారం ప్రారంభం

హాజరైన హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి

కోడుమూరు, జనవరి 22: పట్టణంలో లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయం పునఃనిర్మాణంలో భాగంగా ఆలయ నందీశ్వర ఆలయ ముఖ ద్వారాన్ని సోమవారం హంపీ పీఠాధిపతుతి విద్యారణ్య భారతి స్వామిజీ ప్రారంభించారు. ముందుగా పాతబస్టాండ్ సమీపంలో ఉన్న సీతారాముల దేవాలయంలో హంపీ పీఠాధిపతి ప్రత్యేక పూజలు చేపట్టారు. పూజల అనంతరం ఆయన పాదయాత్రగా లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి చేరుకున్నారు. ఈ పాదయాత్రలో కేంద్ర మాజీమంత్రి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు నిర్వాహకులు, అల్పాహారం, మధ్యాహ్నం అన్నసమర్పణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట్ల హరిచక్రపాణిరెడ్డి, కూడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, జడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి, సర్పంచు భాగ్యరత్న, మాజీ సర్పంచ్ కేఈ రాంబాబు, సీబీలత, కోట్ల కౌశిక్‌రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, డాక్టర్ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.





పాదయాత్రలో పాల్గొన్న కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, హంపి పీఠాధిపతి ఆశీస్సులు తీసుకుంటున్న కోట్ల హరిచక్రపాణి రెడ్డి

మంత్రాలయంలో 59 అడుగుల రామయ్య

ఏకశిల విగ్రహాన్ని ఆవిష్కరించిన పీఠాధిపతి



59 అడుగుల శ్రీరాముని విగ్రహం వద్ద అభివాదం చేస్తున్న పీఠాధిపతి

మంత్రాలయం, జనవరి 22: రాఘవరాయుని చెంత 59 అడుగుల ఏకశిల శ్రీరాముడి విగ్రహాన్ని మంత్రాలయం మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆవిష్కరించారు. భారీగా తరలివచ్చిన భక్తుల నడుమ పీఠాధిపతి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరాముడి ఏకశిల విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు మాట్లాడుతూ మంత్రాలయాన్ని అంతర్జాతీయ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా మారుస్తామన్నారు. శ్రీరాముని అరణ్యవాసం సమయాల్లో మంత్రాలయం ప్రాంతంలో నడయాడిన ప్రదేశంలో శ్రీరాముని ఏకశిల విగ్రహం ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా భారీ విగ్రహానికి సహకరించిన దాతలు, శిల్పులకు పీఠాధిపతి మెమెంటో, శేషవస్త్రం, పలపుష్ప మంత్రాక్షింతలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేశ్ జోషి, ఐపీ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉద్రిక్తత

విచారణ పేరుతో సీఐ దుర్భాషలాడి దాడి చేశారని బాధితుల ఆరోపణ



నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట బాధితులతో మాట్లాడుతున్న టీడీపీ, ముస్లిం సంఘాల నాయకులు

నంద్యాల క్రైం, జనవరి 22 : నంద్యాల పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఓ కేసు విషయంలో టూ టౌన్ సీఐ రాజారెడ్డి స్టేషన్‌కు పిలిపించి దుర్భాషలాడి దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ బాధితులు ఆందోళనకు దిగారు. నాలుగు రోజుల క్రితం డబ్బుల విషయంలో రెండు వర్గాలు ఘర్షణకు పాల్పడ్డాయి. ఈ ఘర్షణలో ఓ వర్గం వారు అధికార పార్టీ నాయకుల అండదండలతో టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి హుసేని, సుభాన్‌లపై కేసు నమోదు చేయించారు. అయితే వారు స్టేషన్ బెయిల్‌తో బయటకు వచ్చారు. సోమవారం విచారణ పేరుతో పోలీసులు స్టేషన్‌కు రమ్మని చెప్పడంతో బాధితులు వచ్చారు. సీఐ రాజారెడ్డి కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడడంతో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామని స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. దీంతో విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, నంద్యాల మున్సిపల్ టీడీపీ ఫ్లోర్ లీడర్ మాబువలి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, ఆవాజ్ కమిటీ అధ్యక్షుడు ఎస్ఏ బాబుల్లా, ముస్లిం సంఘాల నాయకులు పోలీసుస్టేషన్ వద్దకు చేరుకున్నారు. బాధితుల పక్షాన నిలబడి వారికి మద్దతుగా నిలిచారు. డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి డీఎస్పీ మహేశ్వరరెడ్డికి జరిగిన ఘటనను వివరించారు. సీఐపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గొడవ జరిగిన విషయంపై స్టేషన్‌లో కేసు నమోదైందని, పూర్తి వివరాలు తెలుసుకుంటామని టీడీపీ, ముస్లిం మైనార్టీ సంఘాల నాయకులకు డీఎస్పీ నచ్చజెప్పారు.

గుడిసె కృష్ణమ్మ ఇంట్లో స్కార్పియో దొంగతనం

మరో ఐదు ఇళ్లలోనూ చోరీ

ఆదోని, జనవరి 22 : టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిసె కృష్ణమ్మ ఇంట్లో పార్క్ చేసిన స్కార్పియో వాహనాన్ని ఆదివారం అర్ధరాత్రి దొంగలించుకొని వెళ్లారు. ఇంటి ముందు పార్కింగ్ చేసిన స్కార్పియో వాహనాన్ని దుండగులు వెనుక నుంచి మరో వాహనంతో తీసికెళ్లినట్లు తెలుస్తోంది. హౌసింగ్ బోర్డ్ కాలనీలో మూడో పట్టణ పోలీసు స్టేషన్ సమీపంలో గుడిసె కృష్ణమ్మ నివసిస్తున్నారు. దుండగులు మరో వాహనానికి చైన్ వేసి స్కార్పియెనుఉ లాక్కెళ్ళినట్లు సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించారు. గుడిసె క్రిష్ణమ్మ మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పట్టణంలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. అంతేకాక ఆస్పరి రహదారిలో వైపీఆర్ కాలనీలోని ఐదు ఇళ్లలో వరుసగా చోరీలు జరిగాయి. ఇందులో సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి ఇంట్లో చొరబడి రూ.4000 నగదుతో పాటు చిన్న పిల్లల నాలుగు బంగారు ఉంగరాలను దోచుకెళ్ళారు. సెలవులు కావడంతో ఆ ఇండ్ల యజమానులు తాళాలు వేసి వేరే ఊర్లకు వెళ్లడం గమనించి దొంగతనాలు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

ఆస్పరి, జనవరి 22: అప్పుల బాధ తాళలేక మండలంలో ఓ రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. మండలంలోని తంగరడోణ గ్రామానికి చెందిన రైతు మునిస్వామి (46) సోమవారం సొంత పొలంలో ఉరివేసుకున్నాడు. రైతు మునిస్వామి తనకున్న నాలుగు ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశాడు. ఇందుకోసం వివిధచోట్ల రూ.7 లక్షల వరకు అప్పులు చేశాడు. పంటల దిగుబడి రాకపోవడంతో కనీసం పెట్టుబడి కూడా దక్కలేదు. ఈ క్రమంలో రుణదాతల నుంచి ఒత్తిళ్లు అధికం కావడంతో సొంతపొలంలోకి వెళ్లి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య రాధమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ఎంపీటీసీ సభ్యుడు నరసప్ప, రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విధుల్లోకి1450 మంది అంగన్‌వాడీలు

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 22: జిల్లాలో సోమవారం 1450 మంది అంగన్‌వాడీలు విధులకు హాజరయ్యారని ఐసీడీఎస్ పీడీ వెంకటలక్ష్మి తెలిపారు. 1,886 అంగన్ వాడీ కేంద్రాలలో 1,866 మంది టీచర్లు, 1,777 హెల్పర్లు పనిచేస్తున్నారన్నారు. 2,200 మంది అంగన్‌వాడీలకు విధుల తొలగింపు ఉతర్వులను పోస్టు ద్వారా పంపిస్తున్నామని తెలిపారు. మరో వైపు అంగన్‌వాడీలకు మద్దతుగా ఈ నెల 24న రాష్ట్ర బంద్‌కు సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, టీఎన్టీయూసీ, ఐఎన్‌టీయూసీ పిలుపునిచ్చాయి.

3న జిల్లా పరిషత్ స్థాయిసంఘాల సమావేశాలు

కర్నూలు(న్యూసిటీ), జనవరి 22: జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు ఫిబ్రవరి 3న నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈఓ జి.నాసరరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్‌లోని మినీ సమావేశ భవనంలో ఏడు స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసారని ఆయన తెలిపారు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు 2వ స్థాయి సంఘం, 11 నుండి 12 గంటల వరకు 3వ స్థాయి సంఘం, 12 గంటల నుండి 1 గంట వరకు 5వ స్థాయి సంఘం, మధ్యాహ్నం 1 గంట నుండి 2 గంటల వరకు 4వస్థాయి సంఘం, 2.30 గంటల నుండి 3.30 గంటల వరకు 6వ స్థాయి సంఘం, 3.30 గంటల నుండి 4.30గంటల వరకు 1, 7వ స్థాయి సంఘాల సమావేశాలు నిర్వహించనున్నట్లు సీఈఓ పేర్కొన్నారు.

బియ్యపు గింజపై ప్రధాని మోదీ చిత్రం



ఎమ్మిగనూరు, జనవరి 22: ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు బారికి చంద్రశేఖర్ దేశప్రధాని నరేంద్ర మోదీ చిత్రాన్ని చిత్రీకరించి తన ప్రతిభను కనబరిచాడు. రామజన్మభూమి అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ వేళ దేశప్రధాని నరేంద్ర మోదీ కాషాయం జండా పట్టుకొని ఉన్న చిత్రాన్ని బియ్యపు గింజపై చిత్రీకరించి పలువురి ప్రశంసలు పొందాడు.

కర్నూలు

కర్నూలు ● కోడుమూరు ● పాణ్యం

వైసీపీకి గుణపాఠం తప్పదు

» తలకిందులుగా క్లాప్ డ్రైవర్ల నిరసన



తలకిందులుగా నిరసన తెలుపుతున్న క్లాప్ డ్రైవర్లు

కర్నూలు(న్యూసిటీ), జనవరి 22: క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరి ష్కరించకుంటే రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని సీఐటీయూ పాతబస్తీ కార్యదర్శి డి.కుమార్ హెచ్చరించారు. పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ కార్పొరేషన్ ఎదుట క్లాప్ ఆటో డ్రైవర్లు చేపట్టిన సమ్మె 37వ రోజుకి చేరింది. సోమవారం కార్పొరేషన్ ఎదుట క్లాప్ డ్రైవర్లు తలకిందులుగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ పాతబస్తీ కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ ఇన్ని రోజులుగా డ్రైవర్లు సమ్మె చేస్తున్న ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో అబ్దుల్‌దేశాయ్, రఘుశేఖర్, నరేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కొలువుదీరిన రాంబొట్ల ఆలయ నూతన కమిటీ



ఆలయ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే, మేయర్, కార్పొరేటర్లు

కర్నూలు(న్యూసిటీ), జనవరి 21: పాతబస్తీలోని శ్రీరాంబొట్ల ఆలయ నూతన పాలకమండలి కొలువుదీరింది. సోమవారం ఆలయ ఆవరణంలో నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ బీవై.రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. చైర్‌పర్సన్‌గా 45వ వార్డు కార్పొరేటర్ నగరూరు శ్రీనివాసరావు సతీమణి దీప్తి ప్రమాణస్వీకారం చేశారు. సభ్యులుగా గొల్ల రాజేశ్వరి, పూజారి యశోధ, మదిశెట్టి శ్రీదేవి, జె.విజయకుమార్, బొడ్ల రవికుమార్, పెద్దయ్యలతో అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సత్యనారాయణమ్మ, వైజీ.అరుణ, పల్లవి, యూనుస్‌బాషా, సుజాత పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

కర్నూలు(అర్బన్), జనవరి 22: జోహరాపురంలోని తప్పెడగేరిలో తిమ్మరాజ్ బృందం సోమవారం టీడీపీ కర్నూలు ఇన్‌చార్జి టీజీ భరత్ సమక్షంలో పార్టీలో చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు నగరం దోమలకు నిలయంగా మారిందని అన్నారు. నగరంలో మున్సిపల్ అధికారులు పారిశుధ్య పనులను సక్రమంగా చేయించడం లేదన్నారు. కార్యక్రమంలో బుజ్జి, వెంకట్, చిన్నా, మద్దిలేటి, రమేష్, రాజేష్, అయ్యన్న, శేఖర్, సూరి, మధు పాల్గొన్నారు. దర్గా మసీద్ వద్ద పార్టీలో చేరిన వారిలో సమీర్, జమీర్, ఫరూక్, బాబర్, రియాజ్, అవాద్, ఆవేస్ ఉన్నారు.

అర్జీలను త్వరగా పరిష్కరించండి: కమిషనర్

కర్నూలు(న్యూసిటీ), జనవరి 21: స్పందనకు వచ్చే అర్జీలను త్వరగా పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం పాతకౌన్సిల్ హాలులో స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ మోహన్‌కుమార్, ఎస్ఈ డి.వేణుగోపాల్, మెడికల్ హెల్త్ ఆఫీసర్ కే విశ్వేశ్వరరెడ్డి, మేనేజర్ చిన్నరాముడు పాల్గొన్నారు.

సీ క్యాంప్‌లో నేడు జాబ్ మేళా

కర్నూలు(అర్బన్), జనవరి 22: సీ క్యాంప్‌లోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు అధికారి పి.దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు కియా, నవభారత్ ఫర్టిలైజర్స్ తదితర కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు సెల్స్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ రెప్రజెంటివ్స్, సీనియర్ ఎఫ్ ఎస్ఈ ఎజీఎల్ పోస్టులకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు, ఫొటోలతో హాజరు కావాలన్నారు.

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Kurnool, I issue the following notice to general public. My Clients intends to grant loan to **Sri Shaik Pinjari Sharief Basha, S/o Sri P.Masodmiah, resident of H.No. 79-55-56, New Krishna nagar,B Camp, Kurnool** by keeping the below mentioned property of Sri. Pinjari Sharif Basha, Pinjari Haseena Afreen, D/o sri Pinjari Sharif Basha and Pinjari Abdul Kalam, S/o. Sri Pinjari Sharif Basha all are residents of H.No.79-55-56, New Krishna Nagar, B-Camp, Kurnool as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

The Property is residential house plot bearing No.66 in Sy.No.181/1A in colony Called as Madura Villas of B.Thandara padu Village, Kurnool Mandal & Dist, with in Sub Registration office of Orvakal Dist Registration Office of kurnool and bounde as follows.

Boundaries : East: Plot No.77 **West** : 33 feet Road, **North:** Plot No.67 **South:** Plot No.65,

Extent: 133.33 Sq.Yards.

BYREDDY VENKATA RAMANA REDDY
ADVOCATE, KURNOOL,CELL: 94400 79646

బైక్ నుంచి కింద పడి ఒకరి మృతి

కోడుమూరు(రూరల్), జనవరి 22: మండలంలోని ప్యాలకుర్తి స్టేజీ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన బైక్ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు ఇబ్రహీం, బడేషావలి అనే యువకులు పనిమీద కర్నూలు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ప్యాలకుర్తి స్టేజీ సమీపంలో బైక్ నుంచి కింద పడి ఇబ్రహీం(28) అక్కడికక్కడే మృతి చెందాడు. బడేషావలికి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని కోడుమూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడిని కర్నూలు ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈసంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

జగమంతా రామమయం

» అయోధ్య వేడుకలతో నగరంలో పండగ వాతావరణం

» ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు



41వ వార్డులో పూజల్లో పాల్గొన్న గౌరు చరిత

కర్నూలు(కల్చరల్) జనవరి 22: నగరంలోని వివిధ ప్రాంతాల్లో గల శ్రీరామాలయాల్లో సోమవారం ఉదయం నుంచి విశేష పూజాదికాలు చేపట్టారు. స్వామివారికి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు, మూలమూర్తులకు అభిషేక పూజలు, కుంకుమార్చనలు, అష్టోత్తర శతనామ పారాయణాలు, హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. అనంతరం సీతారాముల కల్యాణ వేడుకలను అశేష భక్తుల మధ్య వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో భక్తులకు ప్రసాదాల పంపిణీతోపాటు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నగరంలోని కొత్తపేట శ్రీరామాలయంలో వీహెచ్‌పీ సీనియర్ నేత ఇ.మల్లికార్జునరెడ్డి, ఇ.పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో శ్రీరామునికి అభిషేక, అర్చనాది కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం కార్తీక దీపోత్సవ కమిటీ మహిళల ఆధ్వర్యంలో కుంకుమార్చనలు చేశారు. కార్యక్రమంలో దివంగత జి.పుల్లారెడ్డి కుమారుడు ఏకాంబరేశ్వరరెడ్డి, శ్రీదేవి దంపతులు హాజరై పూజలు చేశారు. పాత నగరంలోని శ్రీరాంబొట్ల దేవాలయంలో, చిన్న అమ్మవారిశాల, ఏకాంత రామాలయంలో, అంబా భవానీ ఆలయం, దండెగేరిలోని సీతారామాలయం, షరీన్ నగర్‌లోని సద్గురు త్యాగరాజ సీతారామాలయంలో, పెద్ద పడఖానాలోని శ్రీరామాలయం, బండిమెట్టలోని గంగాభవానీ సమేత కేదారేశ్వర స్వామి ఆలయం, బుధవారపేటలోని మణికంఠ ఆలయం, వెంకటరమణ కాలనీలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం, సంకల్‌బాగ్‌లోని హరిహర క్షేత్రంలో విశేష పూజాదికాలు నిర్వహించారు. ఈ ఆలయాల్లో స్థానిక భక్తులు వందలాదిగా హాజరయ్యారు.

● **నగరంలో భారీ బైక్ ర్యాలీ:** గీతా మందిరం కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అయోధ్య రాముని చిత్ర పటాలను బైక్‌ల ముందు పెట్టుకొని ర్యాలీ చేపట్టారు. బళ్లారి చౌరస్తాలోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి వన్ టౌన్‌లోని గీతా మందిరం వరకు కొనసాగిన ఈ ర్యాలీలో బీజేపీ, వీహెచ్‌పీ, బజరంగ్ దళ్, వన్ టౌన్ గీతా మందిరం, ఇస్కాన్ సంస్థల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. గీతా మందిరంలో ఇస్కాన్, చెన్నకేశవ భజన మండలి వారి చేత భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గీతామందిరం అధ్యక్షుడు రేగూరు విజయభాస్కర్, కామిశెట్టి గురువయ్య, తల్లం గోపి, రేగూరు బాలకృష్ణ, శ్రీనివాసులు, భాస్కర్, రంగనాథ్, ఓంప్రకాశ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగురూరు రాఘవేంద్ర, నాయకులు లోకేశ్వరయ్య, కోటి జపాల్గొన్నారు.

● **ఆలయాల్లో ఎల్ఈడీ టీవీల ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు**

నగరంలోని ఎంపిక చేసిన 90 దేవాలయాల్లో ఎల్ఈడీ టీవీల ద్వారా అయోధ్యలోని శ్రీరామాలయంలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాలను ప్రత్యక్ష ప్రసారం చేశారు. వన్‌టౌన్‌లోని గీతా మందిరం, షరీన్ నగర్‌లోని సద్గురు త్యాగరాజ రామాలయం, శ్రీరాంబొట్ల దేవాలయం, లలితా పీఠంలో, పెద్ద పడకానాలోని శ్రీరామాలయం, దండెగేరిలోని శ్రీరామాలయం, బుధవారపేటలోని ఈశ్వర ఆంజనేయస్వామి ఆలయం, గురునానక్ వీధిలోని కనకదుర్గ ఆలయం, స్వామిరెడ్డి నగర్‌లోని వినాయక ఆలయం, కేసీ కెనాల్ పక్కన గల వరసిద్ధి వినాయక ఆలయం, ఉద్యోగ నగర్‌లోని వినాయక స్వామి ఆలయం తదితర ఆలయాల్లో వందలాది భక్తులు అయోధ్య వేడుకలను భక్తిప్రపత్తులతో చూస్తూ పులకించి పోయారు.

కల్లూరు: అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠను భక్తులు వైభవంగా నిర్వహించారు. సోమవారం కల్లూరు అర్బన్‌లోని సీతారాముల ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ పాణ్యం ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరుచరిత 41వ వార్డులోని వీకర్‌సెక్షన్ కాలనీ సీతారాముల ఆలయంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరాముడు అందరికీ మార్గదర్శకుడని కొనియాడారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ, 37వ వార్డు ఇన్‌చార్జి క్రిష్ణవేణి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● **కలశాలతో మహిళల గ్రామోత్సవం:** అయోధ్య రామమందిర ప్రారం భోత్సవాన్ని పురస్కరించుకుని కల్లూరు ఊరువాకిలి నుంచి కళశాలతో మహిళలు ఊరేగింపుగా కల్లూరు సీతారాముల వారి ఆలయానికి చేరుకున్నారు. సోమవారం ఆలయ ధర్మకర్త బి.శివకేశవరెడ్డి ఆధ్వర్యంలో భక్తులు హాజరై పూ జలు నిర్వహించారు. లవకుశ వేషధారణతో చిన్నారులు అలరించారు. కార్యక్రమంలో పి.మహేశ్వరరెడ్డి, ఎస్వీ.రామకృష్ణ, చంద్రశేఖరరెడ్డి, పి.వెంకటేశ్వర్లు, చిన్న, గంగాధర్, చిరంజీవి పాల్గొన్నారు. కృష్ణానగర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో రాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయోధ్య ఆలయ ప్రారంభోత్సవాన్ని ఎల్ఈడీ స్క్రీన్‌లో చూసి భక్తులు తరించారు. కార్యక్రమంలో పద్మనాభరెడ్డి, మురళీధర్‌రెడ్డి, రామూర్తి పాల్గొన్నారు. గుత్తి పెట్రోల్ బంక్ సమీ పంలోని శ్రీసూర్యనారాయణస్వామి ఆలయంలో ధర్మకర్తల మండలి, ట్రస్టు సభ్యులు టి.శివరామకృష్ణ ఆధ్వర్యంలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అతిథులను సన్మానించారు..

ఓర్వకల్లు: అయోధ్య రామ మందిరంలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం మండలంలోని ఓర్వకల్లు, కన్నమడకల, పూడిచెర్ల, నన్నూరు, లొద్దిపల్లె, ఉయ్యాలవాడ, హుశేనాపురం, కాల్వ, శకునాల, సోమయాజులపల్లె, కాల్వబుగ్గ, తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఉదయాన్నే శోభాయాత్ర ర్యాలీ నిర్వహించారు. సాయం త్రం వీధుల గుండా పల్లకిసేవ, గ్రామోత్సవం, భజనలు చేపట్టారు. స్వామివారికి కాయకర్పూరాలు సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈవో మద్దిలేటి, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

సి.బెళగల్: మండలంలోని మారందొడ్డి, ముడుమాల, బురాన్‌దొడ్డి, సి.బెళగల్, పల్దొడ్డి, గుండ్రేవుల, కంబందహల్, పోలకల్లు, సంగాల గ్రామాల్లో అయోధ్య రామ మందిరంలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా శ్రీరాముని ఆలయాలలో ప్రజలు పూజలు చేశారు. పల్లకిలో స్వామివారిని ఉంచి ఊరేగిం చారు.

గూడూరు: అయోధ్యలో బాలరాముడు విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఆలయా ల్లో భక్తులు పూజలు నిర్వహించారు. సోమవారం గూడూరుతో పాటు మండ లంలోని గ్రామాల్లో ఆలయాల్లో పూజలు చేశారు. ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠను ప్రజలంతా తిలకించారు.

కోడుమూరు(రూరల్): అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. వర్కూరు, ప్యాలకుర్తి గ్రామాల్లో సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు.



కర్నూలు నగరంలో మహిళల కోలాటం, కలశాలు మోస్తున్న చిన్నారులు, జై శ్రీరామ్ నినాదం చేస్తున్న నాయకులు



కర్నూలులో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజలు



కర్నూలు: దేవత వేషధారణలో చిన్నారులు



పూడిచెర్లలో శ్రీరాములవారికి పూజలు చేస్తున్న భక్తులు



ఓర్వకల్లులో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు



లవకుశ వేషధారణలో చిన్నారులు

ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం

కోడుమూరు, జనవరి 22: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి వైసీపీ ప్రభుత్వం దిగివచ్చేంత వరకు పోరాటం ఆగదు అని సీఐటీయూ నాయకుడు గఫూర్‌మియా అన్నారు. స్థానిక గాంధీ విగ్రహం ముందు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో గత ఆరు రోజులుగా అంగన్‌వాడీలు అమరణ నిరాహార దీక్షలు చేస్తున్నారు. అయితే దీక్ష ను భగ్నం చేసెందుకు వైసీపీ ప్రభుత్వం దీక్షలో కుర్చున వాళ్లను బలవంతంగా అరెస్టు చేసి ఆసుపత్రికి తరలిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వీరన్న అంగన్‌వాడీలు సూలమ్మ, విజయభారతి, అరుణాదేవి, హైమావతి, ఫాతిమా పాల్గొన్నారు.



కోడుమూరులో గాంధీ విగ్రహం ముందు నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

గూడూరు: అంగన్‌వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జె మోహన్ డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో గూడూరులో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 42వ రోజుకు చేరుకుంది. విజయవాడలో అంగన్‌వాడీలు గత ఆరు రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్షలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దీక్షలను భగ్నం చేసి వారిని బలవంతంగా ఆరెస్టు చేసి ఆస్పత్రికి తరలించడానికి నిరసనగా గూడూరులో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నిరసన కార్యక్రమం చేపట్టారు.

నేడు ఓర్వకల్లులో 'జయహో బీసీ'

ఓర్వకల్లు, జనవరి 22: ఓర్వకల్లులో మంగళవారం జరిగే జయహో బీసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ చట్టాన్ని తీసుకువస్తారన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా టీడీపీ పాణ్యం, నందికొట్కూరు ఇన్‌చార్జులు గౌరుచరిత, గౌరు వెంకటరెడ్డి, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌లు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

వారం లోపు వివరాలు అందజేయాలి

కర్నూలు(కలెక్టరేట్),జనవరి 22: రానున్న సాధారణ ఎన్నికలలో విధులను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని డిపార్ట్మెంట్‌ల్లో పని చేస్తున్న సిబ్బంది వివరా లను వారం లోపు అందజేయాలని కలెక్టర్ జి. సృజన మ్యాన్ పవర్ మేనే జ్మెంట్ నోడల్ అధికారి రామ చంద్రయ్యను ఆదేశించారు. ప్రతి డిపార్ట్ మెంట్ హెచ్‌ఓడీలు నిర్ణీత ప్రోఫార్మల్లో డేటా ఎంట్రీ చేసి పంపాలని అధికారులకు సూచించారు. జిల్లాలో 26,000 మంది పనిచేస్తుండగా వీరిలో 8,000 మం ది వివరాలు అందలేదని తెలిపారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

కోడుమూరు, జనవరి 22: కొత్తగా మంజూరైన ఆరోగ్యశ్రీ కార్డులను వైద్య అధికారులు సోమవారం పంపిణీ చేశారు. డిప్యూటీ డైరెక్టర్ వైటల్ స్టాటిస్టిక్స్ డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఒకటో సచివాలయం పరిధి లోని ఇంటింటికీ మంజూరైన ఆరోగ్యశ్రీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేట్ ఆసుపత్రిలో కల్పిస్తున్న ఆరోగ్యశ్రీ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యాధికారులు డాక్టర్ నివాస్, హేమసుందరము, చంద్రశేఖర్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసమూర్తి, కమాల్‌సాహెబ్, సూపర్ వైజర్ నాగసువర్ణ పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

కర్నూలు(న్యూసిటీ), జనవరి 21: మహిళలు స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఎంఏ.హఫీజ్‌ఖాన్ అన్నారు. మెప్మా సహకారంతో గురు రాఘవేంద్ర నగర్‌లో ప్రగతి యూనిట్ ఏర్పాటు చేసిన పేపర్‌ప్లేట్ల తయారీ కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులంతా సుస్థిర జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంతో మున్సిపాలిటీల్లో మహిళా మార్టులు, ఈ-మార్ట్‌లు, ఆహా క్యాంటీన్లు, అర్బన్ మార్కెట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమం లో పీడీ నాగశివలీల, టీపీఆర్ఓ వెంకటలక్ష్మి, సీఎంఎం జి.మురళి, కార్పొరేటర్లు, సీఓ నగేష్ పాల్గొన్నారు.

జగన్ అనాలోచిత నిర్ణయాలతోనే ప్రజల అవస్థలు

కర్నూలు(రూరల్), జనవరి 22: రాష్ట్రంలో జగన్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాతోనే ప్రజలు అవస్థలు పడుతున్నారని టీడీపీ కోడుమూరు ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్ ఆరోపించారు. సోమవారం టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ పాలనలో నష్టపోని వర్గమంటూ లేదని, ప్రతి జనవరికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని హామీనిచ్చిన సీఎం మరోసారి నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. నిత్యావసర సరు కుల ధరలు పెంచి పేదలపై మరింత భారం వేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ కార్యాలయాలను మూసే పరిస్థితికి తీసుకొచ్చిన ఘనత జగన్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన అన్న క్యాంటిన్, క్రిస్మస్, సంక్రాంతి, రంజాన్ తోఫా వంటి పథకాలను రద్దు చేయడం దారుణమన్నారు.

రేపు విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 22: భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ ఆదేశాల మేరకు ఈనెల 23న కర్నూలులోని నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో ఉన్న కేంద్రీయ విద్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి 12 వరకు 9వ తరగతి నుంచి ఇంటర్ స్థాయి విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహి స్తున్నట్లు కర్నూలు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ ప్రియదర్శిని సోమవారం తెలిపారు. చంద్రయాన్, స్పోర్టింగ్ సక్సెస్ ఆఫ్ ఇండియా, వికసిత్ భారత్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఆదిత్య ఎల్-1 అంశాలపై పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకే పేర్లు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. వివరాలకు 08518-272667, 6301556547 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి చదరంగపు పోటీలు

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 22: స్థానిక రిడ్జ్ స్కూల్‌లో ఆంధ్ర చెస్ అసోసి యేషన్, ఆల్ కర్నూలు చెస్ అసోసియేషన్, ఐకాన్ చెస్ అకాడమి సంయుక్తం గా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలు సోమవారం ముగిశాయని సీఈవో గోపినాథ్ తెలిపారు. టోర్నమెంటు విన్నర్, రన్నర్‌గా అనంతపురం జిల్లా క్రీడాకారులు కైవసం చేసుకున్నారన్నారు. శామ్యూల్ స్టీఫెన్ మొదటి స్థానంలో రూ.12వేలు నగదు బహుమతి, ట్రోఫీని, రెండో స్థానంలో భరత్ భూషణ్ రూ.8వేల నగదు, మూడో స్థానంలో తిరుపతి జిల్లాకు చెందిన కలికిరి లతీష్ రెడ్డి రూ.6 వేలతోపాటు కప్‌ను ముఖ్యఅతిథులుగా పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్, రిడ్జ్ పాఠశాల సీఈవో గోపినాథ్, సౌమ్య గోపినాథ్, ప్రిన్సిపాల్ రాజేంద్రన్‌లు అందజేశారు. ఆల్ కర్నూలు చెస్ అసోసియేషన్ ప్రెసిడెంటు గోవిందు జేయర్, ఐకాన్ చెస్ అకాడమీ చైర్మన్ శివరామిరెడ్డి, టోర్నమెంటు డైరెక్టర్ రవి నాయక్ పాల్గొన్నారు.

28న స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభిస్తాం

కర్నూలు(హాస్పిటల్), జనవరి 22: ఈ నెల 28న స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఏపీ వైద్యసేవల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఏపీఎంఎస్ఐడీసీ) ఎండీ డి.మురళీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.వెంకటరంగారెడ్డితో కలిసి స్టేట్ క్యాన్సర్ యూనిట్, కాలిన రోగుల విభాగం, న్యూలెక్చర్ గ్యాలరీ పనులను పరిశీలించారు. స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రికి అత్యాధునిక పరికరాలు త్వరలో రానున్నట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రి సూపరిం టెండెంట్ మాట్లాడుతూ స్టేట్ క్యాన్సర్ యూనిట్‌లో మెడికల్, సర్జికల్ అంకాలజి, పాలేటివ్ కేర్ విభాగాల్లో ఓపీ సేవలను ఈ నెల చివర్లో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో సీఎస్ఆర్ఎంవో వెంకటేశ్వరరావు, సర్జికల్ అంకాలజిస్టు కృష్ణ ప్రకాష్, ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ రమేష్ రెడ్డి, ఈఈ శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఓటర్ల తుది జాబితా ప్రచురణ

గూడూరు జనవరి 22: కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల తుది జాబితా ప్రచురించినట్లు ఆర్డీవో హరిప్రసాద్ తెలిపారు. సోమవారం గూడూరులోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకట రమణ అధ్యక్షతన కోడుమూరు అసెంబ్లీ నియోజక వర్గ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైనల్ పబ్లికేషన్ ఓటరు లిస్టును గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశామన్నారు. తహసీల్దార్ వెంకట రమణ, ఎలక్షన్ డీటీ ప్రవీణ్, కంప్యూటర్ ఆపరేటర్ హనుమంతు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పండ్ల తోటలపై అవగాహన

సి.బెళగల్, జనవరి 22: మండలంలోని బ్రాహ్మణదొడ్డి, మారందొడ్డి, పోలకల్లు, ఇనగండ్ల గ్రామాల్లోని రైతులకు కోడుమూరు ఉద్యానవనశాఖ అధికారి మధుసూదన్‌గౌడు పండ్లతోటల పెంపకంపై సోమవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పండ్ల తోటలను సాగు చేసిన రైతులు ముందుగా భుసార పరీక్షలు చేసుకోవాలన్నారు. ఆయన వెంట హార్టికల్చర్ అసిస్టెంటు చెంచురాజు, నాగన్న, నాయక్ ఉన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 22: ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ ధర్నా చౌక్‌లో వాల్మీకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వాల్మీకి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎస్టీ పునరుద్ధరణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకులను మోసం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, రామాంజనేయులు, సాయిప్రసాద్, భాస్కర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఇంటి పట్టాల పంపిణీ



ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

ఓర్వకల్లు, జనవరి 22: మండలంలోని నన్నూరు గ్రామంలో లబ్ధిదారులకు సోమవారం ఇంటి పట్టాలను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ఇంటి పట్టాలు ఇచ్చామనిని, త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివనాగప్రసాద్, తహసీల్దార్ శివప్రసాద్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ సి.రెడ్డిచెన్నారెడ్డి, ఎంపీపీ తిప్పన్న, సర్పంచ్ బ్రహ్మయ్య, నాయకులు నాగతిరుపాలు, లోటర్ బాషా, రామచంద్రుడు పాల్గొన్నారు.

జై శ్రీరాం

- వైభవంగా సాగిన శ్రీరాముడి శోభాయాత్ర
- కాషాయ జెండాలతో మైనార్టీలు
- రామనామ స్మరణతో మార్మోగిన మంత్రాలయం



ఆదోనిలో ఊరేగిస్తున్న సీతారాముల ఉత్సవ విగ్రహాలు, మహిళల కోలాటం, పెద్దతుంబళంలో..

మంత్రాలయం, జనవరి 22: మంత్రాలయం రాఘవేంద్రస్వామి సన్నిధానంలో అయోధ్య రామమందిరం బాలరాముడి ప్రాణప్రతిష్ఠలో భాగంగా మంత్రాలయంలో శ్రీరాముని శోభాయాత్ర వైభవంగా సాగింది. మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆధ్వర్యంలో శ్రీరాముడు, సీతాదేవి, హనుమంతు విగ్రహాలను పల్లకిలో శోభాయాత్రను ప్రారంభించారు. కులమతాలకు అతీతంగా ముస్లింలు సైతం కాషాయ జెండాను చేతపట్టి జైశ్రీరామ్ అంటూ నినాదాలతో శోభాయాత్రలో పాల్గొన్నారు. యోగీంద్ర కళామండపం నుంచి తుంగభద్ర నది తీరం, వెంకటేశ్వరస్వామి, రామ లింగేశ్వరస్వామి, ఆంజనేయస్వామి, మారికంబాదేవి, ఎన్టీఆర్ సర్కిల్, నాగలదిన్నె రోడ్డు, రామచంద్రనగర్, వాల్మీకి విగ్రహ సర్కిల్, అంబేడ్కర్ సర్కిల్, ఉన్నత పాఠశాల, రాఘవేంద్రనగర్, ఎల్లమ్మగుడి, వినాయక సర్కిల్, రాఘవేం ద్రసర్కిల్ మీదుగా శ్రీమఠానికి శోభాయాత్ర వైభవంగా సాగింది. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, టీడీపీ నాయకులు రాఘ వేంద్రరెడ్డి, రాకేష్‌రెడ్డి పల్లకిసేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేశ్ జోషి, శ్రీపతాచార్, ఐపీ నరసింహమూర్తి, ప్రిన్సిపాల్ రమణారావు, ఈఈ సురేష్ కోనాపూర్, ఏఈలు బద్రినాథ్, శ్రీహరి, సీఐ ఎరిషావలి, ఎస్ఐలు కిరణ్‌బాబు, వేణుగోపాల్ రాజు, మల్లికార్జున, శీనన్న, రాఘవేంద్ర, వీకేసీ రఘు, పరమేష్, వెంకటేశ్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఆదోని టౌన్: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠలో భాగంగా శ్రీరామతీర్థ క్షేత్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆదోని పట్టణంలో శోభాయాత్రను నిర్వహించారు. పెద్దతుంబళంలోని ఆలయానికి చెందిన సీతారాములు, లక్ష్మణుడు, హనుమంతుడి ఉత్సవ విగ్రహాలను స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి మేదారిగేరి వీధిలోని రామాలయం వరకు ఊరేగించారు. మహిళలు నిర్వహించిన కోలాటాలు ఆకట్టుకొన్నాయి. శోభాయాత్రలో కల్లుమఠం పీఠాధిపతి నిరంజన్ గురు సిద్ధదేవరు, మైసూరు పీఠం సుబ్రహ్మమణ్య భారతి స్వామీజీతో పాటు వివిధ సంస్థల, సామాజిక వర్గాల, రాజకీయ నాయకులు కునిగిరి నీలకంఠ, ప్రకాష్ జైన్, విట్టా రమేష్, మలేకార్ శ్రీనివాస్, నాగరాజ్ గౌడ్, మీనాక్షి నాయుడు, మాన్వి దేవేంద్రప్ప, భాస్కర్ రెడ్డి, గుడిసె కృష్ణమ్మ, ఏసీ శ్రీకాంత్ రెడ్డి, డా ముధుసూదన్, మనోజ్ రెడ్డి, బసవన గౌడ్, అంజనేయులు, కొంగే పంపాపతి, చెన్న బసప్ప, అగర్వాల్ పాల్గొన్నారు.

ఆదోని రూరల్: అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం మండలంలోని పెద్దతుంబళం గ్రామంలోని నక్షత్రాకార రామాలయంలో, విరుపాపురం, బైచిగేరి, నలకలకొండ, తదితర గ్రామాల్లో రాముల వారి ఊరేగింపు నిర్వహించారు.

ఎమ్మిగనూరు: అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ వేళ.. జై శ్రీరామ్ నామంతో చేనేతపురి ఎమ్మిగనూరు పులకరించింది. సోమవారం పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో వెలసిన సీతారాముల ఆలయాలలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వీవర్స్ కాలనీలోని సీతారామంజనేయ స్వామి ఆలయం, బైపాస్ రోడ్డులోని అంజనేయ స్వామి ఆలయం, పాత పదకొండో వార్డులోని పాత ఆంజనేయ స్వామి ఆలయం, రామస్వామి ఆలయం, సోగనూరు రోడ్డులోని వజ్ర ఆంజనేయస్వామి ఆలయం, ఎంస్ నగర్‌లోని ఆంజనేయ స్వామి, శిల్పా కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయాల్లో సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వాములకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే స్థానిక అన్నమయ్య సర్కిల్‌లో వెలసిన వెంకటసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని అన్ని ఆలయాల నుంచి సాయంత్రం సీతారాములు, లక్ష్మణ, అంజనేయ స్వామి ఉత్సవమూర్తులను పల్లకి ఊరేగించారు. ఊరేగింపులో భక్తులు భజన పాటలతో అలరించగా మరికొంతమంది డప్పులు వాయిస్తు నృత్యాలు చేశారు. చిన్నారులు సీతారాములు, లక్ష్మణ, అంజనేయస్వామి వేషధారణలతో ఆకట్టుకున్నారు. సోమప్ప సర్కిల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై చిన్నారులు లవకుశ వేషధారణలో రామాయణం పారాయణం చేస్తూ అలరించారు. డీఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

హాలహర్వి: అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా గ్రామాలన్నీ రామ నామస్మరణతో మారుమ్మోగాయి. సోమవారం ప్రతి ఊర్లోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హొళగుంద: మండలంలోని గజ్జెహళ్లి, హెన్నూరు క్యాంపులో, సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు నీలకంఠం సోమవారం తెలిపారు. ఉదయం నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు.

ఆస్పరి: మండల కేంద్రంలోని నారాయణ ప్రైమ్ పాఠశాలలో అయోధ్య రామ మందిరంలో విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం పాఠశాల నుంచి అంబేడ్కర్ విగ్రహం, పలు వీధులలో రామ, లక్ష్మణ, సీత, ఆంజనేయ స్వాముల వేషధారణతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరేష్ ఆచారి, డైరెక్టర్ దీప్తి, అకాడమిక్ డీన్ సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● మండలంలోని అలిగేర గ్రామంలో రామమందిర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ, బీజేపీ కో-కన్వీనర్ గోవిందరాజులు చిగిలి గుడ్ల నాగరాజు, కరుణాకర్, రామదాసు పాల్గొన్నారు.

ఆలూరు: పట్టణంలోని సీతారామాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. అలాగే మొలగవల్లి గ్రామంలో సీతారాముల చిత్రపటాలను వీధుల్లో ఊరేగించారు. కమ్మరచేడు ఆంజనేస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ వేడుకలను మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ హరి, పుష్పవతి, మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

తుగ్గలి: సీతారాములకు వైభవంగా పూజలు నిర్వహించారు. సోమవారం మండలంలోని ఉప్పర్లపల్లి, జొన్నగిరి, తుగ్గలి తదితర గ్రామాల్లో రాముడి, అంజనేయస్వామి దేవాలయాల్లో వేదపండితులు సీతారాముల విగ్రహాలకు, చిత్రపటాలకు పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. జొన్నగిరిలో విరుపాక్షేశ్వర భజన మండలి, ఉప్పర్లపల్లిలో కావలి కృష్ణ సారధ్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

మద్దికెర: గ్రామానికిచెందిన కీర్తిశేషులు పారా రామన్న కుమారులు పారా రామచంద్రప్రసాద్, పారా విశ్వనాథ్, చిట్టెన్న ఆధ్వర్యంలో గణపతి హోమం, సుదర్శన హోమం నిర్వహించారు. ఉత్సవ మూర్తులు శ్రీరంగనాథస్వామి, భూదేవి శ్రీదేవి సతీసమేత విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రంగస్వామి ఆధ్వర్యంలో పురోహితుడు గణపతి హోమం, సుదర్శన హోమం యాగాన్ని నిర్వహించారు. అలాగే మద్దికెర రామస్వామి దేవాలయం, ఎం.అగ్రహారం, హంప గ్రామాల్లో శ్రీరాముడి చిత్రపటంతో పాటు ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఊరేగించారు.

దేవనకొండ: మండలంలోని పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణోత్సవం జరిపి , ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు. ఆయా గ్రామాల్లో సీతారాముల విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ఊరేగించారు.

కౌతాళం: అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం మండలంలోని శ్రీరాములు, అంజనేయస్వామి దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. కౌతాళంలో ఆంజనేయ స్వామి, శ్రీరాముల దేవాలయం, రాజనగర్‌లో శ్రీరాముల దేవాలయం బాపురం, ఉరుకుందతోపాటు అన్ని గ్రామాల్లో సీతారాములుకు మధ్యాహ్నం 12-30 గంటలకు బాలరాముల ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. నదిచాగిలో చిన్నారులు వేసిన సీత, రామ, లక్ష్మణ, ఆంజనేయ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. సాయంత్రం ఆయా గ్రామాలలో రాముల వారి చిత్రపటాలను ఊరేగించారు.

కోసిగి: అయోధ్య రామమందిరంలో బాలరాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం కోసిగిలోని శ్రీరామ దేవాలయంలో శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోసిగి 3వ వార్డులోని ఆంజనేయ స్వామి (కోసిగయ్య గుడి) నుంచి ప్రత్యేక ట్రాక్టరులో పూల అంకరణ చేసి సీతారాములు, లక్ష్మణమూర్తులను ట్రాక్టరుపై ఉంచి శోభా యాత్ర నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ నాయకులు ముకుంద కృష్ణమూర్తి, భోంపల్లి వెంకటేశ్, బసవరాజు, ఉశేనీ ఆధ్వర్యంలో శ్రీరాముని శోభా యాత్ర చేపట్టారు.

గోనెగండ్ల: మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లోని దేవాలయాలలో సోమవారం రామ నామస్మరణతో మార్మోగిపోయింది. ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యలో రామ విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్ని దేవాలయాలలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే పెద్దనేలటురు, హెచ్ కైరవాడి, కులుమాల, అలువాల, గాజులదిన్నె గ్రామాలలో సాయంత్రం భక్త జన బృందం, భజన బృందం ఆధ్వర్యంలో సీతారామాంజనేయ ఉత్సవ విగ్రహాలను మేళ తాళాలతో ఊరేగించారు. వీరభద్ర దేవాలయంలో వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్యస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోనెగండ్లలో మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆంజనేయ స్వామి దేవాలయం, సీతారామాంజనేయ స్వామి దేవాలయంలలో ప్రత్యేక పూజలు చేశారు.

పెద్దకడుబూరు: మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని దేవాలయాలలో సోమవారం రామ నామస్మరణతో మార్మోగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్యలో రామ విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్ని దేవాలయాలలో సాయంత్రం భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే దొడ్డిమేకల, మురవని, తారాపురం, బసలదొడ్డి, రాగిమాన్‌దొడ్డి, గంగులపాడు, గ్రామాలలో సాయంత్రం భక్త జన బృందం, భజన బృందం ఆధ్వర్యంలో పురవీదుల గుండా సీతారామాంజనేయ ఉత్సవ విగ్రహాలను మేళ తాళాలతో వైభవంగా ఊరేగించారు.



మంత్రాలయంలో కాషాయ జెండాను ఊపుతున్న ముస్లింలు



ఎమ్మిగనూరులో..



మద్దికెరలో..



దేవనకొండలో..



గోనెగండ్లలో..



పెద్దకబడబూరులో..



కోసిగిలో.. ఆస్పరిలో రామ, సీత, లక్ష్మణ, ఆంజనేయ వేషధారణలో చిన్నారులు, ఆలూరులో..

చెన్నకేశవరెడ్డికి బీసీలు ఇప్పుడు గుర్తుకు వచ్చారా?

మాజీ ఎమ్మెల్యే బీవీ



కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీవీ జయనాగేశ్వరరెడ్డి

గోనెగండ్ల, జనవరి 22: సీఎం జగన్‌కు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికి బీసీలు ఇప్పుడు గుర్తుకు వచ్చారా అని మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం గోనెగండ్లలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కింది వీధి, ఎస్సీ కాలనీలలో ఎన్టీఆర్, బీవీ మోహన్‌రెడ్డి చిత్రపటాలు పెట్టి పార్టీ జెండాను ఎగుర వేశారు. గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి గోనెగండ్లలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాని ఇంటికి సాగనంపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, తిరుపతయ్యనాయుడు, రమేష్‌నాయుడు, రంగస్వామినాయుడు, రాంపురం రఫీక్, నూరహమ్మద్, బారతం రహంతుల్లా, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రామాంజినేయులు, బడేసా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన వేలం పాటలు

కౌతాళం, జనవరి 22: ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో స్వామి వారికి భక్తులు సమర్పించే బియ్యం, బేడలు, బెల్లం సంవత్సరంపాటు పోగు చేసుకునే హక్కుకు సోమవారం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వాణి ఆధ్వర్యంలో వేలంపాటలు కొనసాగాయి. అయితే బహిరంగ వేలం పాటలో ఎవరూ పాల్గొనకపోవడంతో ఆన్‌లైన్, సీల్డ్ టెండరు వేలం పాటు నిర్వహించారు. సీల్డ్ టెండరులో ఉరుకుందకు చెందిన శ్రీమతి రెడ్డి మమత రూ.18,00,111కు ఉరుకుందకు చెందిన ఈరన్న స్వామి ట్రేడర్స్ వారు రూ.17,51,000లకు వేలం వేశారు. ఆన్‌లైన్ టెండరులో ఉరుకుందకు చెందిన శ్రీమతి రెడ్డి మమత రూ.18,11,000కు టెండరు దక్కించుకున్నట్లు తెలిపారు. దేవస్థానంలో అగర్‌బత్తి స్టాల్ నిర్వహణకు ఎవరూ హాజరు కాకపోవడంతో వేలం పాటను రద్దు చేశారు.

అర్జీలను గడువులోపు పరిష్కరించాలి

ఆదోని, జనవరి 22: స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. నెట్టేకల్లు గ్రామానికి చెం దిన చంద్రశేఖర్ రెడ్డి గ్రామంలో రాస్తా రోడ్డులో అక్రమంగా మరుగుదొడ్డి నిర్మించారని, విచారణ చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే నెట్టేకల్లు గ్రామానికి చెందిన రంగయ్య సర్వే నెంబర్ 130/డీలో 1.47 ఎకరాల భూమికి పట్టాదారు పుస్తకం మంజూరు చేయాలని విన్నవించారు. అలాగే కౌతాళం మండలం కామవరం గ్రామానికి చెందిన సురేష్ సర్వేనెంబర్ 423/1 లో 2.72 ఎకరాల భూమి 1979 నుండి సాగు చేస్తున్నామని, ప్రస్తుతం సదరు భూమి ఆక్రమణకు గురైందని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పరిపాలనా ధికారి గోవింద్ సింగ్, డిప్యూటీ డీఎంహెచ్ సత్యవతి, ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్ రఫి, ఆర్డీవో శివారెడ్డి, సర్వేయర్ వేణుసూర్య పాల్గొన్నారు.

గద్దెరాళ్ల మారెమ్మ హుండీ లెక్కింపు

దేవనకొండ, జనవరి 22: గద్దెరాళ్ల మారెమ్మవ్వ అలయం హుండీని సోమవారం లెక్కించిన్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రశేకర్‌రెడ్డి తెలిపారు. గత ఏడాది మే నుంచి ఇప్పటి వరకు 8 నెలల హుండీ ఆదాయం రూ.4 .53 లక్షలు వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపులో తనిఖీ అధికారి వెంకటేశ్వరరెడ్డి, గ్రామస్థులు సూరన్న ఆనంద్, కొలుట్ల జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గడప గడపలో.. ప్రజలు వలసబాటలో

కోసిగి, జనవరి 22: గ్రామాల్లో పనులు లేక ప్రజలు వలస బాట పడుతున్నారు. మంత్రాలయం వైసీపీ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సోమవారం పల్లెపాడు గ్రామంలో నిర్వహించారు. అయితే.. ప్రజలు మాత్రం ఎమ్మెల్యే వస్తున్న సమయంలోనే ఇంటికి తాళాలు వేసి ఆయన ముందు నుంచే మూటముళ్లు ఎత్తుకుని చిత్తూరుకు పిల్లాపాపలతో కలిసి వలసబాట పట్టారు. ఎమ్మెల్యే గ్రామంలో తిరుగుతున్న సమయంలోనే సుమారు దాదాపు 70 కుటుంబాలు రెండు వాహనాల్లో పిల్లాపాపలతో మూటముళ్లు సర్దుకుని చిత్తూరులో చెరుకు కోతకు వలస వెళ్లారు.

కులగణనపై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు

ఆదోని టౌన్, జనవరి 22: ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణనలో మాదాసి , మాదారి కురువలను మౌఖికంగా చూపుతున్న కులాలతోనే నమోదు చేయాలని, నోడల్ ఆఫీసర్లకు ఆదేశించాలని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మను కలిసి కోరినట్లు ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజ్, గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బసవరాజు సోమవారం తెలిపారు. నాగరాజు, పరమేష్, ఉరుకుందు, గర్జప్ప పాల్గొన్నారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్థులు

మంత్రాలయం, జనవరి 22: మంత్రాలయం మండలంలోని చిలకలడోన గ్రామంలో తాగునీటి కోసం జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో గ్రామస్థులు ధర్నాకు దిగారు. సోమవారం తాగునీటి కోసం నెల రోజులుగా ఇబ్బందులు పడుతున్నా.. అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఖాళీ బిందెలతో సచివాలయం 167 జాతీయ రహదారిపై దీక్షకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్న వైసీపీ సర్పంచ్ భర్త హనుమప్ప గ్రామస్తులతో మాట్లాడిన లాభం లేకుండా పోయింది. పోలీసులు వచ్చి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని చెప్పడంతో ధర్నాను విరమించారు. గ్రామస్థులు పెద్దయ్య, బీటీ హనుమంతు, ప్రతాప్, దేవవనం, బోయ కాశీం పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో సర్పంచుకు తీవ్రగాయాలు

పత్తికొండ, జనవరి 22: పత్తికొండ సమీపంలో ప్యాపిలి రహదారిలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెండ్లిమాన్‌తాండా సర్పంచు లక్ష్మానాయక్‌కు తీవ్రగాయాలయ్యాయి. పత్తికొండలో పని ముగించుకొని రాత్రి గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మోటార్‌సైకిల్ ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడిన ఆయనను పత్తికొండ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు.

అంగన్‌వాడీలను అడ్డుకున్న పోలీసులు

- చలో విజయవాడకు వెళ్తున్న అంగన్‌వాడీలపై నిర్బంధం
- కోసిగిలో రోడ్డుపై బైఠాయించి ధర్నా



కోసిగిలో ప్రధాన రోడ్డుపై ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

కోసిగి, జనవరి 22: అంగన్‌వాడీ కార్యకర్తలు సోమవారం రాత్రి విజయవాడకు వెళ్తున్న వారి వాహనాన్ని ఏఎస్ఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ తమను నిర్బంధించడం అన్యాయం అన్నారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి సుమారు 30 నిమిషాల పాటు ధర్నాకు దిగారు. ధర్నాలో సీఐటీయూ మండల కార్యదర్శి రాముడు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు హెబ్సిబారాణి, లూసమ్మ, వరలక్ష్మి, లక్ష్మి, నాగవేణి పాల్గొన్నారు.

ఆదోని: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యమిస్తే అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరన్న అన్నారు. సోమవారం దీక్షా శిబిరం వద్ద ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీలు పద్మ మ్మ, సరోజ, జానకి, సోమక్క, రిజ్వానా, సరోజ, ఉమా, అంథోనమ్మ, శారద, ఈరమ్మ పాల్గొన్నారు.

మంత్రాలయం: అంగన్‌వాడీ వర్కర్లను విధుల నుంచి తొలగిస్తామనడం సిగ్గుచేటని సీఐటీయూ నాయకులు జయరాజు, అంజిరాజు, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధ్యక్షులు విశాలాక్షి, భీమేశ్వరి, ప్రమీల, లావణ్య అన్నారు. సోమవారం మంత్రాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీగా వచ్చి అంబేడ్కర్ విగ్రహం ముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు ద్రాక్షాయణి, సుజాత, నరసమ్మ, తులసమ్మ, మాధురి, అనిత, నాగవేణి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్: సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె సోమవారానికి 42రోజుకు చేరుకుంది. తహసీల్దార్ కార్యాలయం ముందు అంగనవాడీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ అంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ప్రాజెక్టు నాయకురాలు క్రిష్ణవేణి, గోవర్ధనమ్మ, శైలజ, నీరజా, సీఐటీయూ ఏఐటీయుసీ, ఐఎఫ్‌టీయూ నాయకులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కౌతాళం: అంగన్‌వాడీలు దీక్షా శిబిరంలోనే శ్రీరామునికి పూజలు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడారు.

ఓటర్ల తుది జాబితా విడుదల



తుది ఓటరు జాబితా వివరాలను వెల్లడిస్తున్న సబ్ కలెక్టర్

ఎమ్మిగనూరు, జనవరి 22: ఎమ్మిగనూరు నియోజకవర్గంలో సవరించిన ఓటర్ల తుది జాబితాను జడ్పీ సీఈఓ, ప్రత్యేకాధికారి నాసరరెడ్డి విడుదల చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఓటర్ల తుది జాబితాను విడుల చేశారు. నియోజకవర్గంలో 2,43, 067 ఓటర్లు ఉన్నారు. ఎమ్మిగనూరు మండలం, పట్టణంలో 1,38,679 మంది ఓటర్లు ఉండగా పురుషలు 67813 మంది, మహిళలు 70827 మంది, ఇతరులు 39 మంది ఉన్నారు. ఇందులో ఎమ్మిగనూరు పట్టణంలో 81,898 మంది ఓటర్లు ఉండగా పురుషలు 39,428, మహిళలు 42,436 మంది ఉన్నారు. ఇతరులు 34మంది ఉన్నారు. అలాగే ఎమ్మిగనూరు మండలంలో మొత్తం ఓటర్లు 56,781మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషలు 28,385 మంది, మహిళలు 28,391, ఇతరులు ఐదుగురు ఉన్నారు. అలాగే నందవరం మండలంలో 46,466మంది ఓటర్లు ఉం డగా పురుషలు 22,895 మంది, మహిళలు 23567 మంది, ఇతరులు నలుగురు, గోనెగండ్ల మండలంలో 57,922మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషలు 29,061, మహిళలు 28,859 మంది ఓటర్లు ఉండగా ఇతరులు ఇద్దరు ఉన్నారు. నియోజకవర్గంలో పురుషలు 1,19,769 ఓటర్లు ఉండగా మహిళలు 123253 ఓటర్లు ఉన్నారు. ఇక నియోజకవర్గంలోని ఎమ్మిగనూరు పట్టణం, మండలం, నందవరం, గోనెగండ్ల మండలాల్లో 271 పోలింగ్ బూతులు ఉన్నాయి. ఎమ్మిగనూరు పట్టణంలో 83 పోలింగ్ బూతులు ఉండగా మండలంలో 63, గోనెగండ్ల మండలంలో 67, నందవరం మండలంలో 58 పోలింగ్ బూతులు ఉన్నాయి.

● **పెరిగిన ఓటర్లు:** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 2019లో 2,27,253 ఓటర్లు ఉండగా ప్రస్తుతం 2,43,067 ఓటర్లు ఉన్నారు. దీంతో ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలో 15,814వేల ఓట్లు పెరిగాయి.

ఆదోని: ఆదోని నియోజకవర్గం ఓటర్ల తుది జాబితా ప్రచురించినట్లు సబ్ కలెక్టర్, ఎన్నికల అధికారి శివనారాయణ శర్మ పేర్కొన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో 256 పోలింగ్ కేంద్రాలలో బీఎల్వోలు ఓటరు తుది జాబితాను ప్రచురించామన్నారు. ఇందులో రూరల్ 97, అర్బన్ 159 కేంద్రాలు, పురుషుల ఓటర్లు 1,27,7 98, స్త్రీ ఓటర్లు 1,29,682, ట్రాన్స్‌జెండర్లు 49, ఆదోని నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,57,529 ఉన్నారు. ఇందులో 18,19 సంవత్సరాల నూతన ఓటర్లు 4,815, సర్వీస్ ఎలక్టర్ 110, ఫారం-6 ద్వారా 21,521, ఫారం- 7 ద్వారా 16,359, ఫారం-8 ద్వారా 14,322 ఓటర్లు ఉన్నారు. తహసీల్దార్ వెంకటలక్ష్మి, డీటీ రజనీకాంత్ రెడ్డి, రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.